




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం








•సంపుటి : 4 •సంచిక : 338 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 26 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# 'హైడ్రా' పై మరో రగడ...

**అక్షరవిజేత, తెలంగాణ:** తెలంగాణలో సంచలనంగా మారిన హైడ్రా వ్యవహారం మరోసారి రగడకు దారి తీసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం.. హైడ్రాకు విస్తృత అధికారాలు కల్పిస్తూ.. ఆర్డినెన్స్‌ను రూపొందించిన విషయం తెలిసిందే. దీనికి గవర్నర్ విష్ణుదేవ్ శర్మ ఆమోద ముద్ర కూడా వేశారు. ప్రస్తుతం హైడ్రా దూకుడుకు ప్రభుత్వం మరిన్ని పగ్గాలు అప్పగించినట్టు అయింది. అయితే.. దీనిని సవాల్ చేస్తూ.. బీఆర్ ఎస్ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. దీనిని విచారణకు తీసుకున్న ధర్మాసనం.. పిటిషనర్ వాదనలు పరిగణనలోకి తీసుకుంది. గవర్నర్ ఆమోదం పొందిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు రద్దు చేయాలని.. ఈ మేరకు హైకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయని మంచి రెడ్డి తరఫున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కేసును అప్పటి వరకు వాయిదా వేసింది. అయితే.. గవర్నర్ ఇచ్చిన ఆర్డినెన్స్‌పై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఇక, ప్రతివాదులుగా ఉన్న వారిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్ తదితరులు ఉన్నారు.

## పిటిషన్ వాదనలు ఇవీ..

హైడ్రా అనేది రాజకీయ దురుద్దేశంతో తీసుకువచ్చిన వ్యవస్థగా మంచి రెడ్డి తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనివల్ల అనేక మంది రోడ్డు పాలవుతున్నారని తెలిపారు. అదేసమయంలో సీఎం రేవంత్ సోదరుడి ఇంటిని మాత్రం హైడ్రా అధికారులు ముట్టుకోలేదని .. దీనిని బట్టి రాజకీయ ప్రత్యర్థుల ఇళ్లను, భవనాలను, ఆస్తులను కూల్చేందుకు దీనిని వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యానికి తోడు.. హైడ్రాకు మరిన్ని విస్తృత అధికారాలు కల్పించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే హైడ్రా దూకుడుగా ఉందని.. సామాన్యులను వేధిస్తోందని.. ఈ నేపథ్యంలో విస్తృత అధికారాలు సరికాదన్నారు.

## ప్రభుత్వ ఆలోచన ఏంటి?

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన వేరుగా ఉంది. హైదరాబాద్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు మూసీ నదిని ప్రక్షాళన చేయాలన్న సంకల్పంతో ఉంది. ఈ క్రమంలోనే మూసీ నదిని ఆనుకుని నిర్మించిన కట్టడాలు, ఆక్రమణలను తొలగించాలన్న సంకల్పంతో ఉండడం గమనార్హం. దీనిలో భాగంగానే ఈ ఏడాది జూలైలో హైడ్రాను తీసుకువచ్చింది. అయితే.. రాజకీయ పరమైన వివాదాలు, విమర్శలు హైడ్రాను చుట్టుముట్టాయి. అయినా.. సీఎం రేవంత్ రెడ్డి వెరవకుండా.. ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే మరిన్ని అదికారాలు కల్పిస్తూ.. తాజాగా ఆర్డినెన్స్ తెచ్చారు. దీనిని శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించనున్నారు.



# గుస్సాడీ కనకరాజు కన్నుమూత..
# నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు



**అక్షరవిజేత, తెలంగాణ:** తెలంగాణ కళాకారుడు, గుస్సాడీ నృత్యానికి వన్నె తెచ్చిన కనకరాజు కన్నుమూశారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి గ్రామానికి చెందిన ఆయన 70 ఏండ్ల వయసులో అనారోగ్యంతో శుక్రవారం తుది శ్వాస విడిచారు. రేపు మర్లవాయిలో ఆదివాసీల సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ప్రతి ఏటా దీపావళి సమయంలో గుస్సాడీ నృత్యంతో అందరినీ అలరించే ఆయన ఈసారి పండగ ముందే మృత్యుఒడికి చేరడంతో ఆదివాసీ గూడేల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఆదివాసీల గుస్సాడీ నృత్యానికి 2021 లో కనగరాజుకు భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారం ప్రదానం చేసింది.

అసిఫాబాద్‌లోని ఆదివాసీ బిడ్డల నృత్య రూపకమైన గుస్సాడీకి కనకరాజు ఎనలేని కీర్తిని తెచ్చారు. తమ అస్తిత్వ కళారూపాన్ని ఆయన తరచూ ప్రదర్శిస్తూ భావి తరాలకు తమ ఆచార, సంప్రదాయాలను తెలియ జేశారు. దాంతో, ఆయన పేరు గుస్సాడీ కనకరాజుగా స్థిరపడి పోయింది. ఆదివాసీల కళను బతికిస్తూ.. అందులోనే ఆనందాన్ని వెతుక్కున్న ఆయన పేరును అప్పటి కేసీఆర్ ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు సిఫారసు చేసింది. 2021 నవంబర్ 9వ తేదీన అప్పటి రాష్ట్రపతి రామ్‌నాద్ కోవింద్ చేతుల మీదుగా ఆయన దేశపు నాలుగో అత్యున్నత అవార్డు అయిన పద్మశ్రీని అందుకున్నారు.

కుమరం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలానికి 4 కిలోమీటర్ల దూరంలో గుట్టపైన ఉన్న గిరిపల్లె మర్లవాయి కనకరాజు స్వగ్రామం. రాము, రాజు భాయిలకు ఆయన ఏకైక సంతానం. అప్పట్లో వాళ్లకు దగ్గర్లో బడి లేదు. అయితే.. ఓ మాస్టారు దగ్గర కనకరాజు మరాఠీ వర్ణమాల నేర్చుకున్నారంతే. బాల్యంలో ఆయన తండ్రికి వ్యవసాయం పనుల్లో సాయం చేసేవారు. కాస్త పెద్దయ్యాక కనకరాజు గుస్సాడీ మీద ప్రేమ పెంచుకున్నాడు. పూర్వీకుల నుంచి సంప్రదాయంగా వస్తున్న ఆ నృత్యాన్ని ఆయన దైవ స్వరూపంగా భావించారు.

# సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన



**అక్షరవిజేత, మహబూబ్ నగర్:** 9.48 కోట్ల తో సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో 50 కోతులు మృత్యువాత.. విషప్రయోగమే కారణమా?



**అక్షరవిజేత వేములవాడ రూరల్, :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధి శాంతినగర్ సమీపంలో కోతుల మంది అనుమానస్పద స్థితిలో మృత్యువాత పడింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం శాంతినగర్ శివారులోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్ వైపు వెళ్లిన వ్యక్తులకు దుర్వాసన వచ్చింది. అటుగా వెళ్లి చూస్తే దాదాపు 40 నుంచి 50 కోతులు మృతిచెంది ఉన్నాయి. విష ప్రయోగం చేసిన తర్వాత చనిపోయిన కోతులను ఇక్కడికి తెచ్చి రెండు కుప్పలుగా ఒకదానిపై ఒకటి పడేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండ్రోజుల కింద ఘటన జరిగినట్లు తెలుస్తున్నదని, కోతుల చంపాల్సిన పని ఏముందని హిందూ సంఘాలు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషప్రయోగం చేసిన వారెవరో అధికారులు కనిపెట్టాలని, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మృత్యువాత పడ్డ కోతులను అక్కడి నుంచి మున్సిపల్ సిబ్బంది వాహనంలో తీసుకెళ్లారు. కాగా, ఘటనపై వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ విచారణ చేపట్టారు.

# అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా ఉందాం

**-జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆద్వర్యంలో వికారాబాద్ పట్టణం లోని అనంతగిరి చెక్ పోస్ట్ పాయింట్ నుండి హరిత రిసోర్ట్స్ వరకు సైకిల్ ర్యాలీ, 3కె రన్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సైకిల్ ర్యాలీ, 3కె రన్ లను జిల్లా ఎస్పీ జండా ఊపి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని యువకులు,విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ లు అందరూ దాదాపుగా 450 మంది వరకు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఉల్లాసంగా సైకిల్ యాత్రలో పాల్గొన్నారు ఎస్పీ అన్నారు. ఇట్టి ర్యాలీలు అనంతగిరి చెక్ పోస్ట్ దగర మొదలై హరిత రిసోర్ట్స్ లో ముగిసింది అని అన్నారు. ర్యాలీ అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ సైకిల్ ర్యాలీ, 3కె రన్ లు నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం దేశ అంతర్గత భద్రత కాపాడుతూ వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అసాంఘిక శక్తులతో పోరాడుతూ చనిపోయిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం అందరం అండగా ఉందాం. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారిని గౌరవించుకుందాం అని, ఇట్టి ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున అభినందనలు అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఇట్టి ర్యాలీలో జిల్లా అదనపు ఎస్పీలు యు .రవీందర్ రెడ్డి, మురళీధర్ , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్పి వీరేశ్ ,ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు యువకులు,విద్యార్థులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనతోటే సామాజిక న్యాయం

**-బిసి హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళి పాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి నరేంద్రమోదీ ప్రభుత్వం జనగణనలో కుల గణన చేపట్టి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టేలా చర్యలు తీసుకోవాలని తద్వారా సామాజిక న్యాయం లభిస్తుందని బి.సి.హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో .....విలేకరుల తో మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన తరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువ శాతం ఉన్నారని,జనాభాలో వారి నిష్పత్తికి తగిన ప్రయోజనాలు అందక నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.బిసిలకు విద్యా, ఉద్యోగ,సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో సమానమైన వాటా ఇవ్వాలని అన్నారు.విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడానికి అబ్యంతరాలు ఏమిటో చెప్పాలని కేంద్రాన్ని ప్రశ్నించారు.ఎస్సి ఎస్టీ ల మాదిరిగానే చట్ట సభల్లో బిసి లకుకూడ రిజర్వేషన్లు కల్పించాలని,కులాల వారిగా జనాభా లెక్కలు లేక పోవడం వల్ల బిసిల సంక్షేమం వారి అభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకాల అమలు కూడా సరిగ్గా జరగలేదని అన్నారు.

బిసి కుల గణన కోసం హక్కుల సాధన కోసం పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భవిష్యత్ లో బలమైన బిసి ఉద్యమాన్ని నిర్మిస్తామని ధనుంజయ నాయుడు హెచ్చరించారు.

కులంవారి జనగణన చేయడం ద్వారా రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితి తొలగిస్తూ చట్టం చేయవచ్చని కుల గ్రూపుల నుండి వస్తున్న ఏకపక్ష డిమాండ్లలను ప్రభుత్వాల చపలచిత్త నిర్ణయాలను విడ మరచిచూడడానికి కులం వారి డేటా ఎంతో అవసరం అని ఉజ్జాయింపు డేటాపై ప్రభుత్వాలుఆధారపడరాదని అభిప్రాయపడ్డారు

ఆయన వెంట బీసీ నాయకులు బొద్దుపల్లి సుందరయ్య తునికి పాటి మల్లాచారి సురోజు సీతారాములు సీలోజు సురేంద్ర చారి చిలకరాజు శ్రీను తదితరులు ఉన్నారు.

### సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణలో

# సూర్యాపేట భేష్ పురపాలక సంఘము



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట పట్టణంలో సాలిడ్ వెస్ట్ మెంట్ నిర్వహణలో భాగంగా అవలంబిస్తున్న నూతన పారిశుధ్య విధానాన్ని పురపాలక పరిపాలన శాఖా సంచాలకులు ,తెలంగాణ రాష్టం వారి ఆదేశంల మేరకు సూర్యాపేట పట్టణాన్ని శుక్రవారంరోజున ఖమ్మం జిల్లా మధిర ,వైరా,సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్ నగర్,నేరేడు చర్ల, తిరుమల గిరి మున్సిపల్ కమిషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు, సందర్శించి అభినందించారు ఈసందర్భంగా పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన గల సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మురికి నీటిని ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని అధ్యయనము చేశారు.. అక్కడ వున్న ఇంజనీర్లను ట్రీట్ మెంట్ చేసే విధానాన్నిఅడిగితెలుసుకున్నారు. మరియు బాలెంల డంపింగ్ యార్డ్ ను సందర్శించి డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తున్న సెమి ఆటో మీటర్ సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మిక్సుడ్ వెస్ట్ చెత్తను సెగ్రి గ్రేషన్ చేయు విధానాన్ని వేరు చేసిన తర్వాత చెత్తను స్టోరేజ్ చేయు విధానాన్ని పరిశీలించారు,అనంతరం జమున నగర్ డంపింగ్ యార్డ్ లో తడి - పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని మరియు వాన పాములు ఉత్పత్తి అయ్యే విధాన్నాన్ని అధ్యయనం చేశారు మరియు ప్లాస్టిక్ వెస్ట్ క్యారీ బ్యాగులను శుద్ధి చేసి గ్రైన్డింగ్ చెసి ప్లాస్టిక్ షడ్డర్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ ను ముడి పదార్థంగా చేసి తయారు చేస్తున్న టైల్స్, ఇటుకలు తయారి విధానాన్ని పరిశీలించారు.ప్లాస్టిక్ ముడిపదార్ధాన్ని పైపుల తయారీకి అమ్మడం జరుగుతున్నది అని వాటి ద్వారా మున్సిపాల్టీకి ఆదాయం సమకూరుతుంది అని మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ కమీషనర్ బి. శ్రీనివాసుతెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా కమీషనర్ చింతావేణు,మధిర కమీషనర్ సంపత్,కోదాడ కమీషనర్ రమాదేవి, హుజూర్ నగర్ కమీషనర్ యాకుబ్ పాషా,తిరుమల గిరి కమీషనర్ బుచ్చిబాబు,నేరేడు చర్ల కమీషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ డీ. ఇ.సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,హెల్త్ అస్సిటెంట్ సురేష్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బూరసతీష్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ జూనియర్ అస్సిటెంట్ లు ఎండి.గౌసుద్దీన్,ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్,ఇండ్ల మనోజ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయం పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీస్ ఓపెన్ హౌస్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ ను కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో ఆయుధాల వినియోగం గురించి వివరించారు. కేసుల దర్యాప్తులో క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధులు వివరించారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఆర్ డీస్పీ నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఐ నారాయణ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళారులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దు

**-ప్రభుత్వ కొనుగోలు సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి**

**- పాలమాకుల పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి**



అక్షర విజేత నంగునూరు :- నంగునూరు మండలం లోని పాలమాకుల పిఎసిఎస్ సంబంధించి సంభందించిన వరి ధాన్యంకొనుగోలుకేంద్రాలు బద్ది పడగజె.పి.తాండాఅప్పాలయచేర్వుమోగ్దాంపూర్ నాగరాజుపల్లి గ్రామాల్లోని పిఎసిఎస్ సెంటర్లను ఎల్లంకి మహిపాల్ రెడ్డి చే ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం బద్దిపడగలో ఉంటుంది కావున నంగునూరు మండల గ్రామాల రైతులు సన్న వడ్లు అమ్మదలచిన వారుప్రభుత్వం నిర్ణయించిన ప్రమానికల మేరకు బద్దిపడగ లో ప్యాక్స్ ద్వార ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లో అమ్మి ప్రభుత్వం నిర్ణయించిన బోనస్ రూ.500 పొందవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో , నంగునూర్ మండల తహశీల్దార్ సరిత,కో - ఆపరెటీవ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సతీష్ రెడ్డి, ఆర్ ఐలింగం, డైరెక్టర్లు చంద్రమౌళి, జూంలాల్, శ్రీశైలం, శ్రీనివాస్, ఏఈవోలు లు రేఖ, పవన్,రమ్య మరియు హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన.. దోమందుల సామేలు



అక్షర విజేత ఎర్రుపాలెం: ఆపదలో ఉన్న ఆపన్నుల ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని వారికి తమ వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న గొప్ప మానవతావాది తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమందుల సామేలు. ఎర్రుపాలెం మండలం నారాయణ పురం గ్రామానికి చెందిన దోమందుల మోహన్ రావు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలిసి మోహన్ రావు పార్థివ దేహానికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి ఓదార్పు నివ్వాలని భగవంతుని ప్రార్థించారు. వారు స్థాపించిన దివంగత దోమందుల చిన్న ముత్తయ్య ట్రస్ట్ నుంచి ఆయన అంత్యక్రియలు నిమిత్తం ఐదు వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా రాజకీయ రంగంలో అందరి మన్నలను పొందిన నాయకుడిగా పేరు గడించారు.సామేలు మాట్లాడుతూ మా గ్రామంలో ప్రతి పేదవానికి మా ట్రస్ట్ నుంచి ఆర్థిక సాయం చేయటానికి మేము ఎల్లవేళలా ఆదుకునేందుకు మా తోడ్పాటు ఎప్పుడూ తప్పక ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం ఒక సామాజిక బాధ్యత

-జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆద్వర్యం లో శుక్రవారం జిల్లా శిక్షణ కేంద్రం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఇట్టి రక్తదాన కార్యక్రమంలో పోలీసులతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులు,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ లు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘవిద్రోహశక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేనివని కొనియాడారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారతారు అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దన్నారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసులను, యువకులను, విద్యార్థులను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి ప్రిన్సిపల్ పివి మురళీధర్ , వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి జిల్లా చైర్మెన్ సాయి చౌదరి, వైస్ చైర్మెన్ డా.సత్యనారాయణ గౌడ్, ట్రెజరీయర్ జిడి నాయుడు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,యువకులు,విద్యార్థులు, పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేయాలి టి రవస్ప

-తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్

-ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన ర్యాలి..





అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రం లో ట్రవస్ప తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ విద్యార్థుల నిరసన ర్యాలీ కి ముఖ్య అతిథి తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు ,టి రవస్ప అధ్యక్షులు బంటు సందీప్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం స్కాలర్షిప్ రాష్ట్ర వ్యాప్తంగా పెండిగ్ లొ ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.

ముఖ్య మంత్రి కి మూసి మురికీ నీటి పై ఉన్న శ్రద్ధ విద్యార్థుల స్కర్ షిప్ ల విడుదల చేయటం లో లేదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. వెంటనే పెండీగ్ స్కాలర్ షిప్ లు, ఫీజ్ రియంబర్స్ మెంట్ విడుదల చేయలని డిమాండు చేశారు.

అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఆధారపడి డిగ్రీ కళాశాల నడుపుతున్నాయని అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని వారు సామాజిక స్పృహతో పని చేస్తున్నారని కక్షపూరితంగా

వ్యవహరిచడం సరైంది కాదని ప్రభుత్వ నిర్లక్ష్యంగా వహిస్తే ఉపాధి పై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే అనేక మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు బర్స్మెంట్పై "ఆధారపడి చదువుకుంటున్నారని. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు పై పెను భారం పడుతుంది అని చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్షిప్ ను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో రవస్ప జిల్లా అధ్యక్షులు చమకూరి మహేందర్ జిల్లా ఉప అధ్యక్షులు ధరావత్ తరుణ్ పట్టణ అధ్యక్షులు సిలోజు గౌతమ్ పట్టణ ఉప అధ్యక్షులు చింతపల్లి వెంకటేష్ నాయకులు అఖిల్, సమీర్, కార్తీక్, ఉమేష్, మనోజ్, వినయ్, వాసు, గోపి, మోహన్ తదితరలు పాల్గొన్నారు...

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ నియామకాలు సరికాదు

-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ నియామకాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం సరియైనదికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం పద్మశాలి భవన్ లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశానుసారం ఈనెల 26 న ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేయాలని కోరారు. వచ్చే నెల మూడో తారీఖున జరిగే రాష్ట్ర కమిటీ సమావేశానికి మండల జిల్లా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగలి లు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల విజ్ఞప్తి మేరకు ఎస్సి ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు రాష్ట్రాలవారిగా విభజన చేసుకోమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని ఈ తీర్పును అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలు చేస్తానని నిండు అసెంబ్లీలో చెప్పి మాట మార్చి వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ నియామకాలు చేయడం వలన మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్ర నష్టం జరిగిందని ఇప్పటికైనా కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వర్గీకరణ ప్రక్రియ వెంటనే అమలు చేయాలని,అంబేద్కర్ సహాయనిధి పథకం ద్వారా 12 లక్షల రూపాయలు దళిత కుటుంబాలందరికి అందించాలని సి .ఎం రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ పక్షాణ విజ్ఞప్తి చేయుచున్నాన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్యమాదిగ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు మాదిగ, హుజూర్నగర్ నియోజకవర్గ పెద్ద పంగ కాటయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోవద్దు

-అప్పులు తెచ్చి ఆర్థిక సమస్యల్లో కోరుకుపోవద్దు

-ఆన్లైన్ మోసాలపై మండల ప్రజలు తగిన జాగ్రత్త వహించాలి .ఎస్సై ప్రవీణ్ కుమార్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సామాజిక మాధ్యమాల వేదికగా విపరీతంగా పుట్టుకొస్తున్న ఆన్ లైన్ యాప్ లో ఆర్థికంగా పెట్టుబడులు పెడితే తిరిగి రెట్టింపు నగదు వస్తుందని అపోహలని మండల ప్రజలు ఎవరు నమ్మి మోసపోవద్దని మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, మండలంలో ఈ మధ్యకాలంలో ఆర్జిఏ యాప్ పేరుతో ప్రజలు పెద్ద ఎత్తున సమూహంగా ఒకరి నుండి మరొకరు అత్యాశకు పోయి వేల రూపాయలు అప్పులు తీసుకువచ్చి ఆర్థికంగా పెట్టుబడులు పెట్టారని తీరా చూస్తే రెండు రోజుల క్రితం ఆర్జిఏ యాప్ సంస్థ ఎత్తివేయడంతో మండల ప్రజలు గగ్గులు పెడుతున్న పరిస్థితి మన కళ్ళ ముందు కనిపిస్తుందని, కావున నేటి ప్రస్తుత పరిస్థితుల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకునే అనేక సోషల్ మీడియా యాప్ లు నడుపుతున్న సంస్థలు ప్రజల్ని మోసం చేసేందుకు రకరకాల పద్ధతుల్లో ప్రయత్నిస్తుంటారని, మండల ప్రజలు తగిన జాగ్రత్త చర్యలతో అత్యాశకు పోయి సోషల్ మీడియా వేదికగా వచ్చే ఆన్లైన్ యాప్ ల నందు ఎలాంటి పెట్టుబడులు పెట్టడం గాని లేదా ఇతర ఆర్థిక లావాదేవీలు కొనసాగించడం కానీ చేయవద్దని వారన్నారు, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఇలాంటి యాపుల్లో చేరాలని ప్రచారం చేసిన ఒత్తిడి తెచ్చిన వారి వివరాలని స్థానిక పోలీసులకు అందించాలని , అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బుని ఇలాంటి ఆన్లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టి సంస్థలు బోర్డులు తిప్పేసిన తర్వాత తీవ్రంగా నష్టపోయి ప్రజలు ఆర్థిక సమస్యల్లో కోరుకపోవద్దని వారు సూచించారు.

# సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలంలోని చింతలపాలెం గ్రామంలో

## జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్ కోటాచలం గ్రామంలో



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి ఆకస్మిక పర్యవేక్షణ నిర్వహించారు. ఈ గ్రామంలో ఇంతవరకు తగ్గని నీళ్ల విరోచనాలతో బాధపడుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని చికిత్స పొందుతున్న అటువంటి వారిని పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంపిణీ చేస్తున్నటువంటి మందుల గురించి అడిగి వివరాలను తెలుసుకోవడం జరిగినది. అక్కడ ఉన్న త్రాగునీటి వసతి నీటి సరఫరా పైపులైను లీకేజీలు పరిసరాల పరిశుభ్రత గురించి నీళ్ల విరోచనాలు కలగడానికి కారణాలు తగ్గకపోవడానికి గల కారణాలను వైద్య సిబ్బందితో చర్చించడం తో పాటు కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నటువంటి మెడికల్ క్యాంపులో నిర్వహిస్తున్న మందులను గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. మరణించిన వారి వివరాలు కారణాలుస్థితిగతులను తెలుసుకోవడం జరిగినది పూర్తిగా నీళ్ల విరోచనాలు అదుపులోనికి వచ్చేవరకు మెడికల్ క్యాంపు నిర్వహించేలా వైద్య సిబ్బందికి సూచనలు ఇంటింటి సర్వే నిర్వహించి నీళ్ల విరోచనాలు మొదటి దశలో ఉన్న వారిని గుర్తించి ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపు వద్ద వారికి చికిత్స అందేలా వెంటనే చర్యలు



తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. మల్లారెడ్డిగూడెంలో కూడా పర్యటించి చికిత్స పొందుతున్న వారితో ముచ్చటించి కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులలో తనిఖీ నిర్వహించి తగు సలహాలు సూచనలు వైద్య సిబ్బందికి హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నిరంజన్ కోదాడ ఇతర వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టివేత ఎస్సై కే.రాణి

**-అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసే కఠినమైన చర్య**



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై కే.రాణి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ తూముకుంట వాగు నుండి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే.రాణి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్,కాజా తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వరి పంటపై రైతులకు అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత నంగునూరు:-** సూపర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో వరి పంటపై రైతులకు సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చౌడారం గ్రామంలో సూపర్ 126 వెరైటీ వరి పంట నాణ్యత పైన సూపర్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు రైతులకు డెమో రూపంలో అవగాహన చూపడం జరిగింది ఈ రైతుల సమావేశంలో సూపర్ సిస్ కంపెనీ ఏ ఆర్ ఎం రాజగోపాల్ ఎస్ ఓ బండి గణేష్ మాట్లాడుతు సూపర్ సీడ్స్ వరి వంగడాలు అధిక దిగుబడి నాణ్యత, గింజ అధిక బరువు రావడం జరుగుతుందని అన్ని రకాల రోగాల నుండి తట్టుకుంటుందని రైతులు ఈ రక సూపర్ సీట్స్ వారి వరి వంగడాలను రాబోయే సీజన్ లో పంట వేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎం రాజగోపాల్, ఎస్ ఓ బండి గణేష్ కిరణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా చూడవలసిన చిత్రం లగ్గం..




**అక్షర విజేత, శంకర్ పల్లి** కుటుంబంతో చూడవలసిన చిత్రం లగ్గం అని వీక్షకులు అంటున్నారు. చాలా రోజుల తర్వాత బంధాలకు సంబంధించిన, విలువలు ఏ విధంగా ఉంటాయో ఒక ఇంట్లో ఆడపిల్లకు పెళ్లి చేసి అత్తవారింటికి పంపిస్తున్నప్పుడు గుండెల్లో ఎలాంటి దుఃఖముంటుందో ఒక ఉద్యోగి ఉద్యోగంలో తీరిక లేకుండా తల్లిదండ్రులను చూడకుండా ఉంటున్నప్పుడు ఆ ఉద్యోగికి ఎలాంటి బాధ ఉంటుందో షద్రుచులు కలిగిన చిత్రం లగ్గం అని వీక్షకులు తెలిపారు. ఈ లగ్గం చిత్రం చూసిన ప్రతి ఒక్క వీక్షకుడు ఆనందం, ఆనందభాష్పాలతో థియేటర్ల నుంచి బయటకు వస్తున్నారు. ఈ లగ్గం చిత్రం ఈ సంవత్సరం ఉత్తమ కుటుంబ చిత్రంగా నిలుస్తుందని అదేవిధంగా ఈ సంవత్సరం వచ్చినటువంటి చిత్రాలలో ఈ లగ్గం చిత్రం సూపర్ డూపర్ హిట్ అవుతుందని చిత్రం చూసినటువంటి వీక్షకులు తెలిపారు. ఈ చిత్రం నిర్మించినటువంటి చిత్ర నిర్మాత వేణుగోపాల్ రెడ్డి కి చిత్రంలో నటించినటువంటి నటీనటులందరికీ వీక్షకులు శుభాకాంక్షలు తెలిపారు.

# యుగానికి ఒక్కరే ఆ ఒక్కరు అచ్చంపేట పోలీస్ స్టేషన్లో నిధులు నిర్వహిస్తున్న రాందాస్ కానిస్టేబుల్...

**-ఇటీవల కురిసిన వర్షానికి 10 మంది ప్రాణాలు కాపాడిన వైనం...**

**-తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పదిమంది ప్రాణాలు కాపాడి పునర్జన్మను ప్రసాదించిన ...**

**-అచ్చంపేట పోలీస్ స్టేషన్లో నిధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాందాస్....**





**అక్షర విజేత:అచ్చంపేట** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న రాందాస్ కానిస్టేబుల్. ఇతను చేసిన కార్యక్రమాల గురించి జిల్లా వ్యాప్తంగా చర్చగా మారింది. తెలంగాణ రాష్ట్ర డిజిపి ఇటీవల ఫిలిం ఫోటోగ్రఫీ బెస్ట్ అవార్డుకు సంబంధించి. ఒక ప్రకటన చేయడం జరిగింది. దీనిగాను. నిజమైన అర్హుడు రాందాస్ అని జిల్లా వ్యాప్తంగా కోడై కోస్తుంది మమ్మల్ని కాపాడిన నిజమైన పోలీస్ దేవుని రూపకంగా మమ్మల్ని మాకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మమ్మల్ని కాపాడడం జరిగిందని ఆయన నిజంగా మా ప్రాణాలు కాపాడి మాకు పునర్జన్మను ప్రసాదించాడని తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన ప్రాణం మా ప్రాణానికి అడ్డు వేసి మమ్మల్ని కాపాడిన నిజమైన రక్షక భటుడు అని వరదలో చిక్కుకున్న బాధితులు. సలేశ్వరంలో తమ ప్రాణాలను కాపాడిన బాధితులు. నల్లమల్ల అడవుల్లో తప్పిపోయిన వ్యక్తి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సచ్చందంగా తను పోలీసుగా ఉంటూ పై అధికారుల ఆదేశాల మేరకు వారి పర్యవేక్షణలో అధికారుల సపోర్టుతో ఎందరి నో మరెందరినో కాపాడుతూ పోలీస్ అనే పదానికి రక్షక భటుడుగా మారి వారి ప్రాణాలు కాపాడి నిజమైన నల్లమల్ల అడవి బిడ్డగా గుర్తింపు పొందిన వ్యక్తి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ .రాందాస్ చేసిన సేవలను గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు రాష్ట్ర డిజీపీని జిల్లా ఎస్పీని స్థానిక డిఎస్పిని రాందాస్ చేసిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని సరైన గుర్తింపు అందేలా చూడాలి అని 33 జిల్లాలలో 119 కాంసెన్సీలలో ఎక్కడ కూడా ఇలాంటి కానిస్టేబుల్స్ రాష్ట్రంలో లేరు అని నిజంగా తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా నల్ల మల్ల అడవులను మొత్తం జల్లెడ పట్టి వ్యక్తుల ప్రాణాలు కాపాడుతూ సలేశ్వరం జాతరకు వచ్చిన ఎందరినో భుజాలపై ఎక్కించుకుంటూ వారి గూటికి చేర్చిన ఎన్నో దృశ్యాలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిజిపి జిల్లా ఎస్పీ రాందాస్ ను గుర్తించి తగిన ప్రోత్సాహం సపోర్ట్ అందించాలని ఇలాంటి నిజమైన రక్షక భటుడుగా గుర్తించి ప్రోత్సహం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక

**– జెడ్. పి. హెచ్.ఎస్ ఎల్లంపేట బాలిక గుడిసె శ్రీనిత**

**అక్షర విజేత మరిపెడ:-** ఈనెల 23 24 25 తారీఖున గద్వాలలోని బృందావన్ గార్డెన్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ఎల్లంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన గుడిసె శ్రీనిత అండర్ 32 కేజీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో బంగారు పతాకం సాధించి వచ్చేనెల 8వ తారీఖు నుంచి 12 వ తారీకు వరకు మధ్యప్రదేశ్ లోని విదిష నందు జరగబోవు జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీల్లో పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కర్ రావు ఉపాధ్యాయ బృందం వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..శ్రీనిత గత సంవత్సరం సెల్ఫ్ డిఫెన్స్ లో భాగంగా నేర్చుకున్న తైక్వాండో నుండి జాతీయ స్థాయి కి సెలెక్ట్ అవడం ఎంతో గర్వకారణం. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి సెల్ఫ్ డిఫెన్స్ కోర్సుల్ని ప్రవేశ పెట్టడం వల్ల పాఠశాల యందు సెల్ఫ్ డిఫెన్స్ కు సంబంధించిన క్రీడలు డెవలప్ అవడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా సెల్ఫ్ డిఫెన్స్ లో శిక్షణను ఇచ్చిన శిక్షకులు కల్లేపల్లి రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారికి ఈ ప్రోగ్రాం కోఆర్డినేట్ చేస్తున్న జిసిడిఓ విజయ్ కుమారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# అపూర్వ బదిరుల అండ్ మానసిక రెసిడెన్షియల్ పాఠశాలలో ప్యూరిఫైడ్ వాటార్ మిషన్ బహుకరణ



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** సూర్యాపేట అక్టోబర్ 25 : జిల్లా కేంద్రంలోని కాసరబాదా క్రాస్ రోడ్ లో గల అపూర్వ బదిరుల అండ్ మానసిక రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాలలో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని సూర్యాపేట పట్టణ దిగుమతి అమాలి యూనియన్ వారు ఆర్వో వాటర్ మిషన్ ఉచితంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.శుక్రవారం అపూర్వ బధిరుల పాఠశాల కరెస్పాండెంట్ బి మధునాచారికి వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. అనంతరం అమాలి యూనియన్ వారు ఆర్వో వాటర్ఫిల్టర్ ను సూర్యాపేట పట్టణ దిగుమతి హామాలి యూనియన్ బజార్ మూట అధ్యక్షులు భూపాలు, కార్యదర్శి సైదులు ప్రారంభించి మాట్లాడుతూ మాకు మా తాత ముత్తాతల సంపాదించిన ఆస్తులు లేవు, మేము కష్టార్జితం సంపాదించుకోని బ్రతకాలి సాటి మనిషిని ఇంకో చూడని ఈ రోజుల్లో పిల్లలు యొక్క తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని మానసిక వికలాంగుల మంచినీటినందించడం ఆనందంగా ఉందని వారు అన్నారు.కావున వారికి ప్రత్యేక అభినందనలు విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల యజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట టౌన్ పోలీస్ అంతర్ రాష్ట్ర ఘరానా మోసగాడిని అరెస్ట్ చేసిన సూర్యాపేట టౌన్ పోలీస్

-నిందితునీ వివరము విన్నకోట సాయి కుమార్, వ,, 34 సం,, లు, నివాసం: గొడుగుపెట, మచిలీపట్నం , ఎన్టీఆర్ జిల్లా.



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి గత నేర చరిత్ర గతం లో ఆంధ్రప్రదేశ్ లో పటమట, నున్న ,కృష్ణ లంక, అమలాపురం, మండపేట, గాజువాక, వైజాగ్ రూరల్, తాడేపల్లిగూడెం, గుడివాడ, నందిగామ, భీమవరం, అలమూర్, దవళేశ్వరం, మాచవరం, పెంటపాడు, పామర్రు, ఆరండలపేట, అద్దంకి, తెలంగాణ లో ఖమ్మం పోలీస్ స్టేషన్ల పరిధి లో మోసం (పోల్స్ లో పెట్టిన మోటార్ సైకిల్ కొంటానని చెప్పి నమ్మించి మోటార్ సైకిల్ & ఆర్ సి తో యుక్తంగా ట్రైల్ కి వెళ్ళి వస్తాను అని చెప్పి దొంగిలించుకొని పారిపోయేవాడు) చేసి సుమారు 50 మోటార్ సైకిల్ లు దొంగతనం చేసినాడు.

స్వాధీన వివరములు టీఎస్ 07 కే బి 3001 హొండా ఆక్టివా మోటార్ సైకిల్ నేర విధానము నేరస్థుడు విన్నకోట సాయి కుమార్ తేది: 07-08-2024 రోజు ఎవరినైనా మోసం చేసి మోటార్ సైకిల్ దొంగిలించాలి అని నిర్ణయించుకొని హన్మకొండ నుండి జనగామ కి రాపిడో మోటార్ సైకిల్ ట్స్ 07కే బి 3001 ని బుక్ చేసుకొని జనగామ వరకు వచ్చే క్రమం లో వీలు కానందున అక్కడ నుండి అదనంగా 1000 లు ఇస్తా సూర్యాపేట లో డ్రాప్ చేయమని ఒప్పించి సూర్యాపేట కు రాగానే కొత్త బస్ స్టాండు వద్ద ఒక మెడికల్ షాప్ వద్ద మెడిసిన్ తెమ్మని రాపిడో అబ్బాయిని షాప్ కి పంపించి అతనిని ఏమార్చి మోటార్ సైకిల్ ని దొంగిలించుకొని పారిపోతాడు. పై మోటార్ సైకిల్ పై తిరుగుతూ బొంగుళూర్, ఇబ్రాహీంపట్టణం, యాదగిరిగుట్ట లలో కూడా వివిద రకాల మోసాలు చేశాడు. ఇతనిని నమ్మదగ్గ సమాచారం తో సూర్యాపేట బస్ స్టాండ్ వద్ద పట్టుబడి చేసి రిమాండ్ కి తరలించబడును.

ఈ కేసును ఛేదించటంలో చాకచక్యత ప్రదర్శించిన సూర్యాపేట ఎస్సై కె. గోపి కృష్ణ, కుశలవ మరియు హెడ్ కానిస్టేబుల్ లు కరుణాకర్, కృష్ణ, సైదులు, కానిస్టేబుల్ లు శివ , మధు లను సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ జి .రాజ శేఖర్ సందర్భంగా అభినందించడం జరిగినది.

# అక్రమ మట్టిని తరలిస్తున్న టిప్పర్లను జెసిబి ని పట్టుకున్న పోలీసులు



అక్షర విజేత కొండపాక కుకునూరు పల్లి మండలంలోని ముద్దాపూర్ గ్రామ శివారులోప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ రవాణా చేయుచున్న మూడుటిప్పర్లను, జెసిపి ని శుక్రవారం తెల్లవారుజామున సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కుకునూరు పల్లి పోలీసులు కలిసి పట్టుకున్నారు.

1.లింగాయపల్లి తండా కు చెందిన గుగ్లోత్ శ్రీకాంత్, 2.బంగ్లా వెంకటాపూర్ కు చెందిన కొంతబోయిన వీరేష్, 3.లింగాయపల్లి కి చెందిన బానోతు సాయి ,4.అఖిలేష్ కుమార్ రామ్ జెసిబి డ్రైవర్ పై నలుగురు కలసి మూడు టిప్పర్లు, ఒక జెసిపి నీ కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## రాజీవ్ రహదారిపై

# ప్రమాదాల గుర్తింపు నివారణ చర్యలు

అక్షర విజేత కొండపాక కొండపాక మండలం దుద్దెడ టోల్గేట్ నుంచి వంటిమామిడి వరకు రాజీవ్ రహదారిపై ప్రమాదాల ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలను పోలీసులు చేపట్టారు. శుక్రవారం గజ్వేల్ డివిజన్ లోని కుకునూరు పల్లి, గజ్వేల్, గౌరారం, ములుగు పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉన్న రాజీవ్ రహదారి పరిధిలోని దుద్దెడ టోల్గేట్ నుంచి వంటిమామిడి చౌరస్తా వరకు వరకు ఉన్న 30 బ్లాక్ స్పాట్ ను (ప్రమాదాలు జరిగే ప్రదేశాలను) గుర్తించి పరిశీలించారు.గజ్వేల్ ఇన్ స్పెక్టర్ సైదా, తొగుట సీఐ లతీఫ్, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ , సిద్దిపేట హెచ్ కె ఆర్ డిజి యం విజయభాస్కర్ రెడ్డి, రవి, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు కలసి కలసి సందర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలనివారణ చర్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించారు.సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూమానవ తప్పిదం అధిక వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.



రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. హెచ్ కె ఆర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతోథర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్జాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్,వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలు పడడంతో వాటిని పూడ్చడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్ కు వచ్చే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు.రాజీవ్ రహదారిపై ఇతర రోడ్లలో కార్నర్స్ వద్ద చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడం వలన దగ్గరికి వచ్చే వరకు వాహనాలు వచ్చేవి కనబడుట లేదని పెరిగిన కొమ్మలను తీసేస్తామన్నారు. స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగ నియంత్రణ చర్యలు చేపడతామని తరచుగా వాహనాలు తనిఖీ చేయు మద్యం సేవించిన వారికి అతి వేగంగా వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చున్నారు.

# నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం...

– ఏబీవీపీ పట్టణ కార్యదర్శి నితిన్.

అక్షర విజేత, శంకర్ పల్లి శంకర్ పల్లి పట్టణంలో 26వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శంకర్ పల్లి ప్రధాన కూడలిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉంటుందని ఏబీవీపీ కార్యదర్శి నితిన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి ఉన్న 7,500 కోట్లు ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు ఇవ్వాలని ఆయన తెలిపారు. అలాగే ఇట్టి విషయంపై ఎన్నోసార్లు నిరసన కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని అందువలన శనివారం శంకర్ పల్లి లో ఏబీవీపీ ఆధ్వర్యంలో వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో శంకర్ పల్లి చౌరస్తాలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం ఉంటుందని నితిన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు.



# స్మశాన వాటికకు మూడు గుంటల భూమి విరాళం



అక్షర విజేత కొండపాక కొండపాక మండలంలోని దమ్మక్కపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటిక కొరకు మూడు గంటల భూమి కావాలని శుక్రవారం తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్ ను గ్రామస్తులు అడిగారు. సొంత స్థలం నుండి అనంతుల ప్రశాంత్, అనంతుల సంజయ్ కృష్ణ కలిసి దమ్మక్కపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటిక కింద మూడు గుంటల భూమిని విరాళం అందించారు ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

# పిట్లం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుమ్మరి హనుమంతరావు

అక్షర విజేత పిట్లం. పీట్లం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కుమ్మరి హన్మంతరావు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బత్తిని సురేందర్, క్యాషియర్ గా నీలకంటి సిద్ధార్థ, ఉపాధ్యక్షులుగా కుమ్మరి యాదగిరి, మంగలి రాజు, జాయింట్ సెక్రటరీగా నీలకంఠ నందు, సలహాదారులుగా నీలేష్, దయానంద్, బొడ్ల రాజు, కొండరాజు , దేవల నరేష్ ,తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ ఒక సంవత్సరం పాటు కొన సాగుతోందనీ వారు తెలిపారు.



# ఎదురెదురుగా ఇసుక లారీలు ఢీ డ్రైవర్లకు తీవ్ర గాయాలు

అక్షర విజేత వాజే డు ములుగు జిల్లా వాజేడు మండలం 163 జాతీయ రహదారిపై గుమ్మడి దొడ్డి వంతెన సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం ఎదురెదురుగా రెండు ఇసుక లారీలు వేగంగా ఢీకొన్నాయి ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి లారీల ముందు భాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి తెలిసిన వివరాల ప్రకారం ఇసుక లోడింగ్ తో వస్తున్న లారీ ఇసుక లోడింగ్ కోసం వెళుతున్న మరో కాళీ లారీ ఎదురెదురుగా వేగంగా ఢీకొన్నాయి ఒక లారీ డ్రైవర్ కు కాల్ చేతులు విరిగిపోయాయి మరో డ్రైవర్ కు తీవ్రంగా గాయాలయ్యాయి ఈ ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది



# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ నీ కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే



**అక్షర విజేత పిట్లం.** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ నీ శుక్రవారం నాడు హైదరాబాద్ లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ సభ్యునిగా నియమించినందుకు

**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు**

**- సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** సందర్భంగా తన నియమాకానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు మందుల సామెల్ కృతజ్ఞతలు తెలిపారు.

# చౌప్పకట్లపాలెం లో అంతరాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రం ప్రారంభం.



**అక్షర విజేత బోనకల్ :** మండల పరిధిలో చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీ లో అంతర్రాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాన్ని శుక్రవారం తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, బోనకల్ ఎస్సై మధుబాబు, సివిల్ సప్లై డీ టీ రామచంద్రరావు, ఆర్ ఐ లక్ష్మణ్ లు ప్రారంభించారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు రాకుండా కట్టడి చేయడం కోసమే, లక్ష్యంగా చేసుకొని చెక్ పోస్ట్ ల ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో, ఏఈఓ త్రివేణి, పంచాయతీ సెక్రెటరీ శివశంకర్, చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు, గ్రామస్తులు, గ్రామపెద్దలు , తదితరులు,పాల్గొన్నారు.

# ముగిసిన శిక్షణ సివిల్స్ బృందం అధ్యయనం

**అక్షర విజేత తిరుమలాయపాలెం** మండలం లో శిక్షణ కొరకు గత సోమవారం ఇస్లావత్ తండకు చేరుకున్నారు. వచ్చిన సివిల్స్ బృందం నాలుగు రోజులుగా వారి యొక్క జీవనశైలి అధ్యయనం చేసి కు శిక్షణ ఆఖరి రోజు కావడంతో ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ వారికి వీడ్కోలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు రైతువేదిక, ప్రభుత్వ ఆసుపత్రి, కె.జి.బి.వి. మహిళల విద్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, పోలీసు స్టేషన్ యం.పి.డి.ఓ. కార్యాలయం లను వారి యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. కె.జి.బి.వి. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.రామక్రిష్ణ, ఎస్సై కూచిపూడి జగదీష్ యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కె.నరసింహారావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రమ కుమారి ఆర్ ఐ లు ఆర్.వీరయ్య, లహరి, ఇ.జి.యస్. ఏపిఓ కె.నరసింహారావు, ఐసీడీఎస్ ఏ.సి.డి.పి.ఓ. ఉషారాణి, యం.పి.డి.ఓ. కార్యాలయం పర్యవేక్షకులు యం.యస్.యస్. శారద సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్ జి ఏ పచ్చి మోసం ..

**-లక్షల్లో నష్టపోయిన నిరుపేదలు, రోజు కూలీలు.**

**-వందలాది మందిగా పోలీసులను ఆశ్రయిస్తున్న వైనం**





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** నిరుద్యోగులకు ఉద్యోగాల పేరుతో ప్రారంభమైన ఆర్టీజీఏ సంస్థ ప్రజలకు కోట్ల రూపాయలను ఆశ చూపి లక్షల్లో కట్టించుకొని నిలువునా మోసం చేసిన వైనం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం వెలుగు చూసింది. గత జూలై నెలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో అమెరికాకు చెందిన సంస్థగా చెబుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలంటూ ఓ వ్యక్తి ఆర్టీజీఏ సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించారు తరువాత అవగాహన సదస్సులు పెడుతూ వచ్చిన ప్రతి ఒక్కరి నుంచి రూ 1800లు కట్టించుకోవడమే కాకుండా వారు మరి కొంత మందితో డబ్బులు కట్టించేలా జిల్లా కేంద్రానికి చెందిన కొందరు వ్యక్తులు మధ్యవర్తులుగా పెట్టుకున్నాడు. వీరి ద్వారా ఈ సంస్థల్లో 1800లు కట్టి సభ్యత్వం తీసుకుంటే యాప్ ఇచ్చి ప్రతి రోజు 4 నుంచి 5 యాడ్లను పంపిస్తూ వాటిని చూసిన వారికి ప్రతి రోజు రూ. 60లను యాప్లో జమా చేస్తుంటారు. ఇలా 1800లు కడితే రోజుకు 60రూపాయలు, 4,500లు కడితే 260, 15వేలు కడితే 540, 45వేలు కడితే 1620, లక్షా 20 వేలు కడితే 4,650రూపాయలు ప్రతి రోజు వస్తుంటాయి. ఇవే కాకుండా ఒక వ్యక్తి కింద 400ల మంది సభ్యులు చేరితే వారికి లక్ష రూపాయల వేతనంతో పాటు వారు సమావేశాన్ని పెట్టుకునేందుకు అయ్యే ఖర్చును ఇస్తూ వచ్చారు. ఇలా జమ అయిన రుక్కాన్ని వారంలో ఒక రోజు ప్రతి మంగళవారం విత్డ్రాయల్ పెట్టుకునే అవకాశాన్ని కల్పించగా నిన్న మంగళవారం విత్డ్రాయల్ అప్షన్ కనిపించక పోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సంస్థ ఎత్తేశారని తెలియడంతో కొందరు తమ బందువులు, తెలిసిన వారికి మీ డబ్బులకు మాది గ్యారంటీ అంటూ ప్రామిసరీ నోట్లు రాసి ఇచ్చి లక్షల్లో మోసపోయి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 50వేల మంది ఉన్న ఆర్ జీఏ బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ విషయమై సదరు మోటివేటర్ను లబ్దిదారులు నిలదీయగా తాము కూడా మోసపోయామని చెప్పుకొచ్చారు. ఆర్ జీఏ బాధితులు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సూర్యాపేట పోలీస్టేషన్కు వస్తుండడంతో పోలీసులు సదరు మోటివేటర్ను స్టేషన్కు తీసుకొచ్చి విచారిస్తున్నట్లు తెలిసింది.

# విద్యార్థులకు బ్యాగులు దుప్పట్లు పంపిణీ

**- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డు, 7వ వార్డు రోడ్ల పరిస్థితులను పరిశీలించి బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న సి సి రోడ్ల పనుల అభివృద్ధి గురించి పరిశీలన అనంతరం మాకుల తండలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,బ్యాగులు, దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీ - ర్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్. తాజుద్దీన్, నాయకులు కాలం రవీందర్ రెడ్డి, పానుగోతు రాంలాల్, గంధసిరి అంబరిష, వీసారపు శ్రీపాల్ రెడ్డి, మెంచు అశోక్, అఫ్జల్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, ఎస్టసెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీనునాయక్, అజీజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లోడ్ తో ఉన్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

**అక్షరవిజేత జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామంలో గురువారం రాత్రి 2:30 గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ఇస్సిపేట వాగులోకి వెళ్లేసరికి పోలీసుల రాకను గమనించి గుర్తుతెలియని వ్యక్తులు ఇసుక లోడ్ తో ఉన్న రెండు ట్రాక్టర్లను వదిలి పారిపోయారని, దీంతో ఆ రెండు ఇసుక లోడ్ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని మొగుళ్ళపల్లి పోలీసులు తెలిపారు.

# రాయల్ సీడ్స్ వారి జయభేరి

# బిజీ 2 ప్రత్తి విత్తనంపై రైతులకు అవగాహన

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రాయల్ సీడ్స్ వారి జయభేరి బిజీ 2 ప్రత్తి రకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ కంపెనీ ప్రతినిధి రాయల అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకొని, చెట్టుకు 100 నుండి 120 వరకు కాయలను కలిగి ప్రత్తి తీయుటకు సులభంగా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం రైతు మేకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఈ ఏడాది 18 నుండి 20 క్వింటాళ్ల ప్రత్తి దిగుబడి వస్తుందని, పెట్టుబడి కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ సత్యనారాయణ రెడ్డి, శివాజీ రావు, మహేందర్, రమేష్, నరసింహారెడ్డి, కంపెనీ సిబ్బంది మల్లారెడ్డి, హరీష్, ఆంజనేయులు, రాజ్ కుమార్ లతో పాటు 20 గ్రామాల నుండి సుమారు 800 మంది పాల్గొన్నారు.



# గ్రామాల్లో కోతుల బెడద...

# భయాందోళనలో ప్రజలు.

**-వీదులన్నీ కోతి గుంపులతో హల్ చల్**

**-వరుస దాడులతో జనం బేంబేలు**

**-ఇండ్ల నుండి బయటకు రావడానికి జంకుతున్న ప్రజలు**

**-కోతుల నియంత్ర పట్టించు కోని పాలక వర్గం**



**అక్షర విజేత:రఘునాథపల్లి** మండలం లోని అన్ని గ్రామాలలో కోతుల బెడద ప్రధాన సమస్యగా మారింది.. ఎన్ని ప్రభుత్వాలు మారిన ప్రజలు కోతుల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..గ్రామాల్లో అత్యధిక సంఖ్యలో సంచరిస్తూ ప్రజలపైన దాడులకు పాల్పడుతున్నవి. సంఖ్య పెరగడం వల్ల ప్రజలు బయటికి రాకుండా ఇంట్లోనే ఉండే పరిస్థితి ఎదురైంది..ఇట్టి విషయం పైన అధికారులకు, పాలకులకు సమాచారం అందించిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నివారణకు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని అదేవిదంగా పంటలను పాడు చేయకుండా ప్రభుత్వం వెంటనే వాటిని పట్టించే కార్యక్రమం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ సెల్ వెంకటాపురం

# మండల అధ్యక్షుడి గా రావుల నాని



**అక్షర విజేత వెంకటాపురం( నూగురు )** ములుగు జిల్లా వెంకటాపురం( నుగురు ) మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా యువ నాయకుడు రావుల నాని ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరియాల , రవికుమార్ చేతుల మీదుగా నాని నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టి పి సి సి. మెంబరు నల్లపు దుర్గాప్రసాద్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. సయ్యద్ హుస్సేన్. మన్యం సునీల్. కిరణ్ వర్మవెంకటాపురం. పిఎస్ సి ఎస్ చైర్మన్. చిడెం మోహన్రావు. కాంగ్రెస్ ములుగు జిల్లా బ్లాక్ అధ్యక్షుడు. సాంబశివరావు. కాంగ్రెస్ పార్టీ. సభ్యుడు బాలసాని వేణు. కిషన్ అధ్యక్షుడు. జల్లిగంపల. కళాధర్. చిట్టి మల్ల దేవా యాసం రమేష్.తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు. రావుల నానిని. పలువురు ప్రముఖులు అభినందించారు

# పశువైద్య అదికారులు సమయపాలన పాటించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ మండలం లోని మాచవరం గ్రామం లోఉన్న పశు వైద్య శాలను మెదక్ పట్టణం లోని జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వ గదిని పశు వైద్య శాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు సమయ పాలన పాటించాలని, పశువులకు సమయానికి వ్యాక్సిన్ వేయాలని పశువులకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని,రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా గ్రంథాలయం ను పరిశీలించారు.గ్రంథాలయం లోని పరిసరాలను,మరుగు దొడ్ల ను పరిశీలించారు.గ్రంథాలయం లో ఇంటర్నెట్ ను ఏర్పాటు చేయాలన్నారు.నూతన పుస్తకాలు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.గ్రంథాల యాలు విజ్ఞాన బండగరాలన్నారు

గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించలని కోరారు.ఈ కార్యక్రమం లో పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్ ,జిల్లా గ్రంథాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయాలి



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలంలో గుండెపుడి నుండి బురహన్ పురం వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే మరమతులు చేపట్టాలని సిపిఎం గ్రామ కార్యదర్శి గుండాగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అకాల వర్షాల నేపథ్యంలో కొట్టుకపోయిన రహదారిపై పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి వారు మాట్లాడుతూ గ్రామం నుండి మోటార్ సైకిల్ స్కూల్ బస్సులు ఆటోలు వెళ్లడానికి రోడ్డు సౌకర్యంగా సరిగ్గా లేకపోవడం వల్ల, బడి పిల్లలు రైతులు కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గుండెపుడి శాఖ కార్యదర్శిలు బోడపట్ల రాజశేఖర్,షేక్ షరీఫ్,అలీ శ్రీనివాస్ రెడ్డి,కందాల రమేష్,బయ్యా సురేష్, బింగి మహేష్, తదితరులు పాల్గొన్నారు

# పిట్లం సిహెచ్ సెంటర్లో

# ఉచిత కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత పిట్లం.** పిట్లం సిహెచ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం లోని సిఎస్సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరికిషన్ రావు ఆధ్వర్యంలో 39 మందినీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 7.3 స్పెక్టికల్ పేషెంట్లు 17మందిని సరోజినీ దేవి ఆస్పిటల్ కుఆపరేషన్ కు పంపారు.

# కాలం చెల్లిన నిత్యవసర సరుకులు అమ్మితే

# కఠిన చర్యలు తీసుకుంటాం...

**- ఫుడ్ సెక్యూరిటీ అధికారి ప్రత్యూష...**



**అక్షర విజేత కడెం :** కిరాణా షాపుల్లో బేకరీలో కాలం చెల్లిన నిత్యవసర సరుకులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని నిర్మల్ జిల్లా ఫుడ్ సెక్యూరిటీ అధికారి ప్రత్యూష అన్నారు. మండల కేంద్రంలో కొన్ని షాపులను ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రమైన కడెం తో పాటు వివిధ కిరాణా షాపుల్లో బేకరీల్లో కాలం చెల్లిన నిత్యవసర సరుకులు కూల్ డ్రింక్స్ పెరుగు ప్యాకెట్లు అమ్ముతున్నారు అనే సమాచారం మేరకు ఒక బేకరీలో తనిఖీ చేయగా వాళ్లు ముందు జాగ్రత్తగా ఎలాంటి కాలం చెల్లిన సరుకులు దొరకకుండా చూసుకున్నారని అన్నారు. త్వరలోనే సడన్ తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు..

## ఆపదలో ఉన్న తోటి డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్న రేషన్ డీలర్ ముంతాజ్.

**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** ఆత్మకూర్( ఎస్) మండలం పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ అరేంపుల రాములు చిన్న కూతురు మిర్యాల సంతోష భవానికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ నగర్, సూర్యపేట రేషన్ డీలర్ ముంతాజ్ తనవంతు సహాయంగా 30వేల రూపాయలు వారికి ఆర్థిక సహయం చేసారు వారి దాతృత్వానికి సూర్యాపేట జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు, షేక్ ఖాజా,పి నాగయ్య, బి శైలజ, ఏపూరు రేషన్ డీలర్ వెంకన్న, అసోసియేషన్ తరపున ముంతాజ్ ని అభినందించినారు.

## అధికారం పోయిన తర్వాత కేటీఆర్ కు నిరుద్యోగులు గుర్తుకొచ్చారా

**-దేశి సాయి పటేల్ నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి**



**అక్షర విజేత నర్సంపేట/** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పది సంవత్సరాలు అధికారంలో ఉండి నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదు అటువంటిది అధికారం కోల్పోవగానే నిరుద్యోగులు గుర్తుకొచ్చారా అధికారమున్న కాలంలో ఒక్క జాబ్ నోటిఫికేషన్ ఇవ్వలేదు ఏనాడు నిరుద్యోగులను పట్టించుకోలేదు హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద నిరుద్యోగులు ధర్నా చేస్తారని ధర్నా చౌక్ ను ఎత్తివేసిన పాపం వారిది.ఏనాడు గుర్తుకురాని రైతులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేక విమర్శలు గుప్పిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ మూసీ నది ప్రక్షాళన చేస్తుందంటే ఎక్కడ మైలేజ్ వస్తుందేమోనని కేసీఆర్ కేటీఆర్ లు ఓర్వలేక కాంగ్రెస్పై లేనిపోని నిందలు వేస్తున్నారు మీరు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక విజన్ తో అన్ని పథకాలను ప్రక్షాళన చేస్తూ పారదర్శకంగా ముందుకెళ్తుంటే మా ఆనవాళ్లు ఉండవని మీరు ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు మీరు ఎంత చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు కనుక ఇకనైనా తండ్రి కొడుకులు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించండి.

## నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందాలి

**-ఐకేపీ కేంద్రంను ప్రారంభించిన డీపీఎం జి. రత్తయ్య**





**అక్షర విజేత చివ్వేంల:** శుక్రవారం చివ్వేంల మండల కేంద్రంలోని అక్కలదేవిగూడెం గ్రామంలో ఐకేపీ దాన్యం కొనుగోలు కేంద్రంను డీపీఎం జి. రత్తయ్య లి తోపాటు ఏపీఎం సైదయ్య, సీసీ ఉపేందర్, ఏ ఓ వెంకటేశ్వర్లు, వి ఒ ఏ ఝాన్సీ,మరియు ఎక్స్ సర్పంచ్ పుట్ట గురువేందర్, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, లి ప్రారంభించారు ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడారు. రైతులు ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి కొని తేమ తాలు లేకుండా కేంద్రానికి తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళసంఘాల అధ్యక్షురాలు సైదమ్మ, కార్యదర్శి మాశ్రు ,గ్రామ పెద్దలు ,ఐకెపి కేంద్రాల నిర్వాహకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ సాగులో మన జిల్లా ప్రాధాన్యత సంతరించుకోవాలి...

**-వ్యవసాయ,ఉద్యాన శాఖ సంయుక్తంగా ఆయిల్ పామ్ విస్తరణ పై సమీక్ష...**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ...**



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి** మెదక్ జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తరణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత తెలుస్తుందని దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో పగడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన వన, వ్యవసాయ విస్తరణ, లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేటు లిమిటెడ్ విస్తరణ అధికారులు, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తరణ పై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట విస్తరణ ను ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తుంది, అదేవిధంగా దేశానికి అవసరమైన నూనె ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం కావున నూనె ఉత్పత్తి లో స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు.వరి తో పోల్చుకుంటే రెంట్టింపు ఆదాయం పొందవచ్చు రైతులను కొత్త పంటల సాగు వైపు మళ్ళే విధంగా రైతులను అవగాహన పరచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని చెప్పారు. ఏఈఓ తమ వంతు బాధ్యతగా ప్రాధాన్యత అంశగా తీసుకొని రైతులను గుర్తించాలని వివరించారు.ఆయిల్ పామ్ విస్తరణ కూడా ప్రతి ఏఈఓ య్నొక్క బాధ్యత కాబట్టి రైతులను ఆయిల్ పంట సాగు వైపు ప్రోత్సహించాలని ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ మొత్తంగా 26, 450 సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడునని అన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి, ప్రతాప్ సింగ్ జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేది జర్నలిజం

**-ప్రజా సంక్షేమ పథకాలను జర్నలిస్టులు ప్రజలకు చెరవేయాలి ...**

**-జర్నలిస్టు రాసే ప్రతి వార్త పేద ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి...**

**-రఘునందన్ రావు ఎంపీ...**



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో శుక్రవారం జర్నలిస్టులకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో “వార్తలప్” వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వర్తలప్ కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా వార్తలు ప్రచురించాలన్నారు.విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, జర్నలిస్టులు రాసే ప్రతి వార్త పేద వాళ్లకు ఉపయోగకరంగా ఉండేలా అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఏర్పడిన సంతల్లో మండల కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు అవసరాల నిమిత్తం వచ్చే విద్యార్థినిలు మహిళల కు మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారని ఇలాంటి వాటిపై వార్తలు రాసి సమాజానికి జర్నలిస్టులు మేలు చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జర్నలిజం చాలా పవిత్రమైందని నిజమైన వార్తలు ప్రచురించాలని సమాజంలో ఉన్న వివక్ష మూఢనమ్మకాలు సామాజిక బహిష్కరణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా వార్తలు రాయాలని ప్రజలను చైతన్య పరచాలన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణ కాంత్ ,శివ చరణ్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, డి పి ఆర్ వో రామచంద్ర రాజు,బాబురావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి ఫౌండేషన్ సహకారంతో.. తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ







**అక్షర విజేత చివ్వేంల :** చివ్వేంల మండలం బండమీద చందుపట్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాధమిక మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సహకారం తో, తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థులకు నోట్ బుక్స్, గ్రామర్ బుక్స్, డిక్షణరీ లు , జామెట్రి బాక్స్ లు, మహనీయుల చిత్ర పటాలు, టీచర్ బ్యాగ్స్ అందించటం జరిగింది.

ఈ కార్యక్రమనికి ముఖ్య ముఖ్య అతిది గా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, కస్తూరి ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణ, మహేష్ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, భవిష్యత్తు భారత దేశం తరగతి గది లోనే నిర్మాణం అవుతుందని, విద్యార్థులు చదివు ని ఇష్టపడి చదవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్, తెలంగాణ యువజన సంఘము
ఎల్ల వెళ్లాలా సహాయం అందేంచెందుకు సిద్ధంగా ఉంటుంది అని ఈ సందర్భంగా తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల తెలంగాణ యువజన సంఘము అధ్యక్షులు చెరుకు నగేష్ , గౌరవ సలహాదారు గుద్దేటి చిన్న వెంకన్న, భూక్యా వెంకన్న, మరియు యువజన విభాగం నుండి కోడి రవి,గుద్దేటి మధుసూదన్ , శిగ నాగరాజు, కోడి లక్ష్మణ్,కెసిఆర్ బయ్యా, ముక్కంటి,మల్లేష్

మరియు పాఠశాల ల ఉపాధ్యాయులు గురు మూర్తి, రామ్మూర్తి , లిఅరుణ శ్రీ, యాదయ్యలిమరియు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# పాత తాండూర్ లోని ఘటన




**-మద్యం మత్తులో భార్యను చంపిన భర్త**

**-మృతురాలి చిన్నమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు**

**-పోలీసుల విచారణలో అంగీకరించిన భర్త శ్రీకాంత్**

**-అంతకుడి కి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ తరలింపు**

అక్షర విజేత, తాండూర్ భార్యను కొట్టి చంపిన భర్తను తాండూరు పోలీసులు రిమాండుకు తరలించారు. శుక్రవారం తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో కేసు వివరాలను వెల్లడించారు. గురువారం రాత్రి తాండూరు మున్సిపల్ పరిధి పాత తాండూరు రైల్వే గేటు సమీపంలో సుజాత అనే మహిళను ఆమె భర్త శ్రీకాంత్ హత్య చేసిన సంఘటన వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. యాలాల మండలం కమాల్‌పూర్‌కు చెందిన సూజాత(23)కు 8ఏండ్ల క్రితం వివాహము జరిగింది. మొదటి భర్త నుంచి విడిపోయిన సుజాత కమాల్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్(28)ను రెండో వివాహము చేసుకుంది. కొన్నాళ్లుగా వారు పాత తాండూరు రైల్వే గేటు సమీపంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు.

గురువారం ఉదయం ఇద్దరి మధ్య కుటుంబ కలహాలతో వాగ్వివాదం జరిగింది. శ్రీకాంత్ విచక్షణ కోల్పోయి సుజాతను కర్రతో కొట్టాడు. రక్తపు మడుగులో సుజాతను ఆమె చిన్నమ్మ గిరిజాపురం చంద్రమ్మ తాండూరులోని జిల్లాప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. శుక్రవారం హతుడు శ్రీకాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. దీంతో నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించడం జరిగిందని సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# ఖానాపూర్ మండలంలో 3000 కి చేరువలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు.

**-భాజపా మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్**



అక్షర విజేత నర్సంపేట/ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్ మాట్లాడుతూ గత నెల రోజులుగా సాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో చురుకుగా సాగుతుందని, గత 10 సంవస్సరాల బీజేపీ పాలనలో సాగిన అభివృద్ధి, సంక్షేమం చూసి ఎప్పుడు లేని విధంగా మండలంలో పెద్ద సంఖ్యలో స్వచందంగా ఆన్లైన్ ద్వారా సభ్యత్వం చేసుకుంటున్నారని తెలిపారు

ఈ నెల 30 వ తారీకు వరకు జరుగు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతూ ఇవ్వాల్సిందిగ మండల ప్రజలను కోరారు

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో 20 గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని తెలిపారు.మండలం లో 4 నుంచి 5 గ్రామ పంచాయతీ సర్పుంచులు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలువబోతున్నామని, మరొక 6 గ్రామాల్లో గెలుపు, ఓటమిని నిర్ణయించే శక్తి గా మండలంలో భారతీయ జనతా పార్టీ బలపడిందని తెలిపారు.

# మూసీని ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

**- హైదరాబాద్ లో గాంధీ ఐడియాలజీ సెంటర్**

**- పటేల్ విగ్రహంలా బాపూఘాట్లో గాంధీ విగ్రహం**

**- దక్షిణాది రాష్ట్రాలపై ఎన్డీయే సర్కార్ వివక్ష**

**- ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

అక్షరవిజేత,హైదరాబాద్ : హైదరాబాద్ వేదికగా జరిగిన ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ముఖ్యమంత్రి కీలక ప్రసంగం చేశారు. దేశ అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్ర, ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అదే సమయంలో కాంగ్రెస్ హయాంలో దక్షిణాదితో పాటు ఉత్తరాదికి మేలు జరిగింది, కానీ ఎన్డీయే హయాంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని రేవంత్ రెడ్డి విమర్శించారు..

కాంగ్రెస్ హయాంలో దేశంలో అభివృద్ధి కోసం భాక్రానంగల్ నుంచి, నాగార్జున సాగర్ వరకు ఎన్నో ప్రాజెక్టులు కట్టారు. కొత్త యూనివర్సిటీలు ఏర్పాటు చేసి విద్యావ్యవస్థలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఇందిరా గాంధీ హయాంలో గరీబీ హఠావో తో ఎన్నో మార్పులు చేశారు. ప్రతి ఒక్కరికీ ఆహారం అందాలని చర్యలు చేపట్టారు. రాజీవ్ గాంధీ హయాంలో ఓటింగ్ వయసును 21 నుంచి 18 ఏళ్లకు మార్చారు. కంప్యూటర్లతో ఐటీ విప్లవం తీసుకురావడంతో పాటు టెలికాం రంగంలో మార్పులు తీసుకువచ్చారు. మహాత్మగాంధీ ఆలోచనల ప్రకారం స్థానిక సంస్థల్లో అధికారాలను కల్పించిన ఘనత కాంగ్రెస్దే నన్నారు. పీవీ నరసిహారావు దక్షిణాది నుంచి ప్రధానిగా సేవలు అందించిన గొప్పవ్యక్తి. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ తో కష్టాల్లో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన తెలుగు ఠీవీ..మన పీవీ నరసింహారావు. నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ వరకు కాంగ్రెస్ నేతలందరూ ప్రజలందరి మౌలిక అవసరాలు తీర్చాలని ప్రయత్నం చేశారు. తరువాత 30 ఏళ్లు టెక్నాలజీ, టెలికాం ఇతర రంగాల్లో కాంగ్రెస్, యూపీఏ సేవలు అందించింది. కాంగ్రెస్, యూపీఏ హయాంలో ఎన్నో విప్లమాత్మక మార్పులు వచ్చాయన్నారు.నెహు నుంచి మొదలుకుంటే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ వంటి అనేక మంది కాంగ్రెస్ ప్రధానులు ఈ దేశంలో అనేక సంస్కరణలు, విప్లవాలు తీసుకువచ్చారు. మరి మూడో సారి ప్రధాని అయిన నరేంద్రమోడీ ఈ దేశ ప్రజల కోసం ఏ రెవల్యూషన్ తీసుకువచ్చారు..? ఈయన హయాంలో దేశానికి ఏం సేవలు చేశారు..? ఎవరికి ప్రయోజనం చేకూర్చారో చెప్పండి. నేను సవాల్ విసురుతున్నా. పార్టీలను, ప్రభుత్వాలను విడగొట్టారు. ప్రభుత్వాలు ఏర్పాటు చేసేందుకు పనిచేశారు. కానీ ప్రజలకు మాత్రం ప్రధాని మోదీ పార్టీ ఏం చేయలేదు. రైతులను పట్టించుకోవటం లేదు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప మీరు చేసిందేంటీ..? ఈ దేశంలో ఉత్తర, దక్షిణ భారత దేశం అనే విభజన తేవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.గతంలో నార్త్ ఇండియా నుంచి ప్రధాని అయితే, సౌత్ ఇండియా నుంచి రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించింది. కానీ ప్రధాని మోదీ హయాంలో ఇలాంటి సంప్రదాయాన్ని తుంగలో తొక్కారు. అందుకే దక్షిణాది నుంచి నీలం సంజీవరెడ్డి, అబ్దుల్ కలాం లాంటి వాళ్లు రాష్ట్రపతి అయ్యారు. కానీ ఎన్డీయే హయాంలో కేవలం అధికారంలోకి రావడానికి మాత్రమే ప్రధాని మోదీ పార్టీ ప్రయత్నాలు చేసింది కానీ దక్షిణాదికి చేసిందేమీ లేదు. దక్షిణాదికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మేలు చేసింది, కానీ ఇప్పుడు ఎన్డీయే మాత్రం దక్షిణాది నుంచి పెద్ద ఎత్తున పన్నులు తీసుకుంటోంది. కానీ తిరిగి ఇచ్చింది ఏమీ లేదన్నారు.దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. సౌత్ స్టేట్స్ కు ప్రధాని మోడీ అందించిన సహకారం చాలా తక్కువ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దగా నిధులు ఇవ్వకపోయినా ఇక్కడి ఓట్లు కావాలని ఎలా అడుగుతారు. నార్త్ స్టేట్స్ తో పోలిస్తే సౌత్ స్టేట్స్ ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువ. కేంద్రానికి మేం ఒక్క రూపాయి పంపిస్తే కేవలం రూ.40 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయి. అదే యూపీ నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే రూ.7, బిహార్ కు రూ.6 వెనక్కి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా నిధుల విషయంలో మాత్రం వివక్ష జరుగుతూనే ఉంది. ప్రధాని మోడీ ఉత్తర భారత దేశానికి చెందిన వ్యక్తి కావటమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణమన్నరు. “అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా బాపూ ఘాట్ అభివృద్ధి చేయబోతున్నాం. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉంది. గుజరాత్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహంలా... బాపూ ఘాట్ లో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. గాంధీ వారసులుగా మేం బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతాం. దీన్ని బీఆరెస్, బీజేపీ ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయి? .. మీరు గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ మేము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మీ బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారెందుకు..? ఎందుకంటే మేము గుజరాత్ కు పోటీ ఇవ్వబోతున్నామని అందువల్లే తెలంగాణను, హైదరాబాద్ ను ఫినిష్ చేయాలని బీజేపీ నేతలు మా ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటున్నారు. ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్ కు పోటీ ఇస్తుందనే విషయం తెలిసే మా ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయి. బీఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడతారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ నిర్మిస్తే సమస్య ఏంటీ..?అని ప్రశ్నించారు.పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సీఎం కేసీఆర్ పది సార్లు కూడా సెక్రటేరియట్ కు రాలేదు. ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారు. కేసీఆర్ కు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్ ఆయనే ఫ్రీడం ఫైటర్ అని చెప్పుకుంటాడు. నాకేమీ అభ్యంతరం లేదు. తన ఫాంహౌస్‌లో పడుకొంటాడు. పదేళ్లలో ఒక్కసారి సచివాలయానికి రాలేదు. గత పది నెలల్లో ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాలేదు. మీకు డెమొక్రసీపై గౌరవం ఉంటే ఎందుకు రావట్లేదు. తానో జమిందార్, ప్రజలందరూ గులాంలని కేసీఆర్ అనుకుంటాడు. అందుకే బయటరు రావడం లేదు. తెలంగాణలో నాలుగు కోట్ల ప్రజలు ఎన్నుకుంటేనే మేము అధికారంలోకి వచ్చాం. మీకు నచ్చకుంటే ఇంట్లో కూర్చోండి. మా ప్రభుత్వాన్ని పని చేయనివ్వండి. మా ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలు అంతా గమనిస్తున్నారు. పార్లమెట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతో కేసీఆర్ ప్రజల ఆలోచనను అర్థం చేసుకోవాలి. ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సర్కార్ ను పడగొట్టాలని అనుకున్నారు. కానీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలే నాకు మద్దతుగా నిలిచారన్నారు.

# పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులు

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**



అక్షరవిజేత వరంగల్ బ్యూరో ప్రజల భద్రత కొరకై నిరంతరం పనిచేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ ఓపెన్ హౌస్ విక్షించేందుకు నగరంలోని పలు విద్యా సంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, అలాగే బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులకు పోలీస్ తుపాకుల పనితీరు ను వివరించారు. ఈ ఓపెన్ హౌస్ కు తరలి వచ్చిన కాలేజీ యువత ప్రధానంగా పోలీస్ జాగిలాలతో అధిక సమయం గడపడం కొస మెరుపుగా నిలిచింది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలని, ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను మరువద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం డీసీపీ సలీమా, రవీందర్, అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ లు అనంతయ్య, సురేంద్ర,దేవేందర్ రెడ్డి, ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీధర్,, సతీష్, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, సతీష్ తో పాటు ఆర్. ఎస్.ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన ఎమ్మెల్యే



అక్షర విజేత మరిపెడ:- ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయాలపాలైన డోర్నకల్ మండలం దుబ్బతండ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ అజ్మీర సక్రాం ను పరామర్శించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ సక్రాం ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొని రెస్టు తీసుకోవాలని సూచించారు అనంతరం వారికి ఆర్థిక సహాయం అందించారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com